



# అద్భుతమైన క్లినిక్

**టాంజానియా**

ఈ వారం మిషన్ కథ టాంజానియాలో భాగమైన మరియు ఆఫ్రికా తూర్పు తీరానికి కొద్ది దూరంలో ఉన్న జాంజిబార్ ద్వీపంలో సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ క్లినిక్ ప్రారంభించడానికి దారితీసిన అద్భుతమైన సంఘటనలను వివరిస్తున్నది. ఈ క్లినిక్ ఈ త్రిమాసం యొక్క ప్రత్యేకమైన మిషన్ ప్రాజెక్టులలో ఒకటి. దీని కథ 1980ల మధ్యలో ప్రారంభమైంది.

జాంజిబార్కు చెందిన సీనియర్ ప్రభుత్వ అధికారి ఇబ్బందికి గురి అయ్యాడు. టాంజానియా రాజధాని "డోడోమా" ను సందర్శించినప్పుడు సీఫ్ షరీఫ్ హమద్‌కి ఒంట్లో బాగాలేదు. ముఖ్యమంత్రిగా, ఆయన ఆ ద్వీపంలో శక్తివంతమైన నాయకుడు మరియు జాంజిబార్ అధ్యక్షుడి తర్వాత రెండవ స్థానంలో ఉన్నారు. కానీ ఈ ప్రత్యేకమైన రోజున, ఆయనకు బలహీనంగా మరియు తనకు బాగుండనట్లుగా భావించాడు.

అప్పుడు ఎవరో ఆయనను సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ క్లినిక్కు వెళ్లమని సిఫార్సు చేశారు. ఆయన పని చేసే పార్లమెంటు భవనానికి సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ క్లినిక్ దగ్గరలో లేదు. పార్లమెంటు భవనానికి దగ్గరలో ఇతర ఆసుపత్రులు ఉన్నాయి. అయిననూ ముఖ్యమంత్రి ఎడ్వెంటిస్ట్ క్లినిక్కు వెళ్లారు. అక్కడ తనకు లభించిన చికిత్స మరియు సంరక్షణ పట్ల ఆయన సంతోషించి, క్లినిక్ సిబ్బందిని, "మీరు ఎవరు?" అని అడిగాడు. వారు, "మేము సెవెంత్-డే ఎడ్వెంటిస్టులం" అని బదులిచ్చారు.

"మీ సంస్థకు నాయకత్వం ఉందా?" అని ఆయన అడిగారు.

అందుకు వారు, "అవును, మాకు నాయకత్వం ఉంది" అని అన్నారు.

అప్పుడు ఆయన, "జాంజిబార్ ద్వీపంలో ఇలాంటిది ప్రారంభించవచ్చా?" అని అడిగారు.

వారు, "అవును, మేము చేయగలము " అని అన్నారు.

క్లినిక్ సిబ్బంది ఈ అభ్యర్థనను ఎడ్వెంటిస్ట్ చర్చి యొక్క టాంజానియా యూనియన్ మిషన్‌కు అందజేశారు, దీనిని గూర్చి నాయకులు సంతోషించారు. 1930ల చివరలో మొదటిగా సువార్త సేవకులు అక్కడికి వచ్చినప్పటి నుండి జాంజిబార్ చాలా సవాలులతో

కూడిన ప్రాంతంగా నిరూపించబడింది. ఆ సువార్త సేవకులు గ్రంథ విక్రయ సువార్తికులు. మరియు ఎక్కువ మంది క్రైస్తవులు కాని ఆ ద్వీపంలో, పుస్తకాలను విక్రయించడంలో వారు విఫలమయ్యారు.

ఇటీవల, మద్యం, పొగాకు మరియు పంది మాంసం వలన కలుగు ప్రమాదాలపై అవగాహన కలిగించుట కొరకు ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహించడానికి వైద్యులను అక్కడికి పంపడం ద్వారా చర్చి మరింత విజయవంతమైంది. జాంజిబార్ నమ్మకాలకు అనుగుణంగా ఆరోగ్య కార్యక్రమాలు జరిగాయి మరియు అందుకు మంచి స్పందన లభించింది.

ఇప్పుడు, జాంజిబార్ ముఖ్యమంత్రి ఎడ్వెంటిస్టులను చర్చి యొక్క ఆరోగ్య కార్యకలాపాలను గణనీయంగా విస్తరించగల క్లినిక్‌ను ప్రారంభించమని ఆహ్వానిస్తున్నారు. అది నమ్మశక్యంగా లేనంత మంచిగా అనిపించింది.

టాంజానియా యూనియన్ మిషన్ క్లినిక్ ప్రారంభించే ఆలోచనను రూపొందించుటకు ముగ్గురు సభ్యులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. త్వరలోనే, ఆ ముగ్గురు కమిటీ సభ్యులు జాంజిబార్కు చేరుకుని, 1986లో ముఖ్యమంత్రి కార్యాలయంలో ఆయనను కలిశారు. తనకు చికిత్స చేసిన ఎడ్వెంటిస్ట్ క్లినిక్ను ఆయన గుర్తు చేసుకున్నారు మరియు క్లినిక్ను వెంటనే ప్రారంభించే పనిలో పాల్గొనమని కమిటీ సభ్యులను ఆహ్వానించారు. ఎడ్వెంటిస్ట్ క్లినిక్ ప్రాజెక్ట్ కోసం ప్రతిపాదనను ఆమోదించమని ఆయన ఆ ద్వీపం ఆరోగ్య అధికారులను ఆదేశించారు.

నెలలు గడిచాయి కానీ, ఏమీ జరగలేదు. క్లినిక్ ప్రాజెక్ట్ కు ఆమోదం లభించలేదు.

చివరగా, ఒక చర్చి నాయకుడు ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి క్లినిక్ ప్రాజెక్ట్ విషయంలో ఏమి జరుగుతున్నదని అడిగారు.

జరిగిన ఆలస్యం పట్ల ముఖ్యమంత్రి కలత చెందారు. ప్రాజెక్ట్ ప్రతిపాదన త్వరగా ఆమోదించబడుటకు ఆయన జోక్యం చేసుకున్నారు.

అప్పుడు చర్చి క్లినిక్ కోసం ఒక స్థలాన్ని కనుగొనవలసి వచ్చింది. గత ఐదు సంవత్సరాలుగా ద్వీపంలో నివసిస్తున్న ఒక గ్రంథ విక్రయ సువార్తికుడిని సహాయం చేయమని చర్చి నాయకులు కోరారు. ఆ వ్యక్తి ఒక వీధికి ఎదురుగా ఒకప్పుడు హోటల్‌ను నిర్వహించిన రెండు భవనాలను కనుగొన్నాడు. ఈ భవనాలు రెండు సంవత్సరాలుగా అమ్మకానికి ఉన్నాయి. చర్చి ఈ భవనాలను కొనుగోలు చేసింది.

క్లినిక్ ఏర్పాటు చేయడానికి డాక్టర్ జోసియా తయాలి అనే వైద్యుడు వచ్చాడు. అతని పర్యవేక్షణలో, భవనాలు పునరుద్ధరించబడ్డాయి మరియు వైద్య, శస్త్రచికిత్స మరియు ప్రయోగశాల పరికరాలు ఏర్పాటు చేయబడ్డాయి.

క్లినిక్‌లో ఔషధాలను విక్రయించే ఫార్మసీని తెరవడానికి డాక్టర్ జోసియా అనుమతిని పొందాడు. ఆ దేశపు చట్టం ప్రకారం, జాంజిబార్లో అందించే అన్ని వైద్య సేవలు ఉచితంగా ఉండాలి మరియు అతను క్లినిక్ సిబ్బందికి జీతము చెల్లించడానికి డాక్టర్ జోసియా ఒక మార్గాన్ని వెతుకుతున్నాడు. మందుల అమ్మకాల నుండి వచ్చే డబ్బు క్లినిక్ సిబ్బంది జీతాలను కవర్ చేయడానికి మరియు మరికొన్ని మందులు కొనడానికి సరిపోతుందని నిర్ధారించబడినది.

జాంజిబార్ సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ డిస్పెన్సరీ జనవరి 31, 1988న ప్రారంభించబడింది. జాంజిబార్ ముఖ్యమంత్రి చాలా సంతోషించారు. ఆ తర్వాత, తన కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురైనప్పుడు, ఆయన వారిని చికిత్స కోసం ఎడ్వెంటిస్ట్ క్లినిక్‌కు పంపాడు. క్లినిక్‌లో చికిత్స పొందిన ఇతర ప్రసిద్ధ రోగులలో జాంజిబార్ అధ్యక్షుడి భార్య మరియు ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. అయితే, చాలా మంది రోగులు క్లినిక్ సమీపంలో నివసించే వారు.

పదవీ విరమణ చేసిన డాక్టర్ జోసియా గారు, ఈ క్లినిక్‌ను “దేవుని అద్భుతం” అని పిలిచారు.”దీనిని మేము ప్రారంభించలేదు. ఇది జాంజిబార్లో పనిచేయడానికి దేవుని పిలుపు,” అని ఆయన అన్నారు.

జాంజిబార్ సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ డిస్పెన్సరీ దాదాపు 40 సంవత్సరాలుగా జాంజిబార్లో కీలకమైన సేవలను అందిస్తోంది. ఆ సమయంలో, ప్రైవేట్ క్లినిక్లు తెరవడానికి అనుమతించబడ్డాయి మరియు ఎడ్వెంటిస్ట్ క్లినిక్ కూడా వారి సేవలకు చెల్లింపులను స్వీకరించుటకు అంగీకరించడంలో వారితో చేరింది. అయితే ఇప్పుడు దానిఎడ్వెంటిస్ట్ క్లినిక్ నిర్వహించబడుచున్న ఆ రెండు భవనాలు పాతబడ్డాయి మరియు క్లినిక్ భవనాలను కూల్చివేసి వాటి స్థానంలో నూతన భవనాలు నిర్మించవలసిన అవసరం ఉంది. ఈ త్రిమాసం యొక్క 13వ సబ్బాతు కానుకలు ధారాళంగా ఇవ్వడం ద్వారా మీరు ఈ అద్భుత కథలో భాగం కావచ్చు, ఈ కానుకలను క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్ట్ ఆఫరింగ్ అని కూడా పిలుస్తారు.